# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్




**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 11 :**డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 9 మంది ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 50 వరకు అర్జీలు అందాయి.వాటిపై అదనపు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల క్వాలిటీ పరీక్షించిన తర్వాతే బిల్లులు చెల్లించాలి

- బిజెపి నాయకులు కాళ్ల ధనరాజ్ డిమాండ్
- కలెక్టర్ కు వినతి పత్రం



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 11 :**కాకినాడ రూరల్ మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జాతీయ ఉపాది హామీ పథకం ద్వారాపల్లెపండుగ కార్యక్రమము ద్వారా కేటాయించిన నిధులతో గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టవలసిన అధికారులు ఆ నిధులను నిరుపయోగకరంగా చేయడం పట్ల ఆవేదన కలిగించిందని బీజేపీ నాయకులు కాళ్ళ ధనరాజ్ పేర్కొన్నారు.ఇదే విషయాన్ని కలెక్టర్ కు ఫిర్యాదు చేయడాం జరిగిందని ఆయన తెలిపారు. తిమ్మాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని మూడు సి.సి. రోడ్డు నిర్మాణాలు చేపట్టారు.

1) సిసి రోడ్లు నిర్మాణాలు చేశారు. ఎన్.ఐ.సి. వర్కు ఐ.డి నెం. 0204023001/ఆర్.ఎస్/ 9999005213219 గల రూ.21.50 లక్షలతో 0.034 మీటర్లు రోడ్డు నిర్మాణం.

2) ఎన్.ఐ.సి. వర్కు ఐ.డి నెం. 0204023001/ఆర్.ఎస్/9999005213220 గల రూ.22.50 వ్యయంతో 0.359 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం.

3) ఎన్.ఐ.సి. వర్కు ఐ.డి నెం. 0204023001/ఆర్.ఎస్/9999005213221 గల రూ.33.50 లక్షలతో 0.551 కిలోమీటర్లు పొడవు గల రోడ్లు నిర్మాణాలు చేపట్టి యున్నారు.

మూడు రోడ్లు నిర్మాణాలు కూడా మూడు వర్కు కోడ్లతో సుమారు 1.5 కిలో మీటర్ల రోడ్డును ఎటువంటి జన ఆవాసాలు లేనిచోట వేయడం జరిగిందని తెలిపారు. అలాగే జాతీయ ఉపాది హామీ పథకం ద్వారా వేసిన రోడ్లు ఎటువంటి కూలీలు సహాయం లేకుండా ప్లాంట్ కాంక్రీట్ ద్వారా రోడ్లు వేశారని. ఈ రోడ్డులో కంకర, ఇసుక,సిమెంట్ సమపాళ్ళలో లేవని దీనిపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టాలని క్వాలిటీ నియంత్రణ మండలి పరీక్షించిన తర్వాత నాణ్యతా ప్రమాణాలు ఉంటేనే బిల్లులు చెల్లించాలని లేనియెడల దానిపై విచారణ చేపట్టి దానికి సహకరించి అధికారులను శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నగర పంచాయతీ కమీషనర్ గా రవివర్మ



**ముమ్మిడివరం పెన్ పవర్ నవంబర్ 11:**ముమ్మిడివరం నగర పంచాయతీ కమీషనర్ గా బాధ్యతలు తీసుకున్న పి.రవివర్మ .గతంలో ఇక్కడ చేసిన వర్మకు ఉద్యోగుస్తులతో , ప్రజలతో సత్సంబంధాలు వున్నాయి.కావున అందరిని సమన్వయం చేస్తూ నగర పంచాయతీని అబివృద్ధి చేస్తానన్నారు

# రవాణాకు సిద్ధంగా ఉన్న టేకు దుంగలు





**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 11 :** అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా టేకు దుంగలు రవాణాకు సిద్ధంగా ఉన్నాయని స్థానికు లు అంటున్నారు.

మండలంలోని చామ గడ్డ పంచాయతీ దద్దిలికవాడ గ్రామంలో గిరిజన రైతుల పట్టా భూములలో భారీగా టేకు చెట్లు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. దశాబ్ద కాలం క్రితం నుండి ఈ టేకు చెట్ల పైన కన్నేసిన స్మగ్లర్లు, గిరిజన రైతులను నమ్మించి, రెవెన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో భారీగా కలప రవాణా చేశారని తెలిపారు. గత నెలలో ఏ విధమైన పర్మిషన్ లేకుండానే అటవీ శాఖ అధికారుల కనుసన్నలతోనే టేకు దుంగలతో భారీ వాహనం మైదాన ప్రాంతాలకు తరలిపోయిందని స్థానికులు తెలిపారు. అడ్డతీగల,సూది కొండ రేంజ్ పరిధులు దాటి రాజమండ్రిలో అటవీ శాఖ స్పెషల్ స్క్వాడ్ సిబ్బందికి చిక్కిందని తెలిపారు. అటవీశాఖ సిబ్బంది కనుసన్నలలోనే అక్రమంగా టేకు దుంగలు రవాణా అవుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ పై అధికారులు స్పందించి అక్రమ కలప రవాణాను నిరోధించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

# ఆదిత్య మహిళా కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు




**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 11 :**స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నవంబర్ 11 మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ డా. బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ భారతదేశం స్వతంత్ర దేశంగా మారిన తర్వాత మన దేశానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేసి విద్యావ్యాప్తికి ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జయంతి వేడుకలను జాతీయ విద్యా దినోత్సవంగా 2008 నుండి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే కరుణ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1947 నుంచి 1958 వరకు మన దేశానికి మొదటి విద్యా శాఖ మంత్రిగా సేవలందించారని తెలిపారు.భారతదేశంలో నిరక్షరాస్యతను తగ్గించి అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక సదుపాయాలను కల్పించడం ద్వారా విద్య యొక్క ఆవశ్యకతను దేశ నలుమూలల వ్యాపించేలా కృషి చేసారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల వైస్ ప్రిన్సిపాల్ నాగ శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి సురేఖ దేవి,ఫిజికల్ డైరెక్టర్ ఎన్ సత్యవతి విద్యార్థులు పాల్గొన్నారు.

# పేపరుమిల్లులో పని కల్పించాలంటూ నిరసన




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**మండలంలోని పినపళ్లలోనున్న పేపరుమిల్లులో పని కల్పించాలంటూ మహిళలు సోమవారం తమ నిరసనలు తెలియజేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం సమీపంలోని రావిచెట్టు వద్ద నిరసన తెలుపుతూ ఆదిశగా వెళ్లే వాహనాలను నిలిపివేశారు. గత రెండేళ్లుగా స్థానికులకు పని కల్పించాలంటూ పేపరు మిల్లు యాజమాన్యానికి, ప్రజా ప్రతినిధులకు వినతులు అందజేస్తున్నా పట్టించుకోకపోవడం వల్లే తమ నిరసనకు దిగినట్లు మహిళలు తెలిపారు. గ్రామ ప్రజలకు పనులను కల్పించకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కొత్తూరు%-%వెదురుమూడి రోడ్డులో బారీ వాహనాలు నిలిచిపోవడంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. ఉదయం నుంచి రాత్రి వరకూ ట్రాఫిక్ నిలిచిపోయినా నిరసన తెలుపుతున్న మహిళలను కనీసం పరామర్శించి సమస్యలను పరిష్కరించాలన్న స్పృహ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులకు కానీ, యాజమాన్యంతో పాటు మరెవ్వరికీ లేకపోవడం విమర్శలకు తావిస్తుంది.

# అయినవిల్లిలో న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమం.

**అయినవిల్లి, పెన్ పవర్ అక్టోబరు11:** ఈ నెల 16వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు అయినవిల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయపు మండల మహిళ సమాఖ్య కార్యా లయంలో న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు బ్లాక్ స్థాయిలో జాతీయ మహిళా కమిషన్, విధాన్ సే సమాధాన్ పేరిట మహిళలతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ మరియు రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ వి నరేష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా చట్టాలు, మహిళల హక్కులు మహిళల రక్షణ తదితర అంశాలపై అవ గాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. కావున ఈ యొక్క న్యాయ అవగాహన శిబిరంలో మహిళలు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# దుర్గాడ శివాలయంలో భక్తులు రద్దీ





**గొల్లప్రోలు నవంబర్ 11 పెన్ పవర్ :** గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికి వేకువ జాము నుండి సర్వదర్శనాలు కల్పించారు... ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు స్వామివారికి విశేషాలు అభిషేకాలు నిర్వహించి, పంచ హారతులు సమర్పించారు..కార్తీక మాసం సోమవారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నది ..కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు పర్యవేక్షణ చేశారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రబడ్జెట్

అడబాల రత్న ప్రసాద్



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 11 :**2024- 25 రాష్ట్ర వార్షిక బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమం సమపాళల్లో ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు దగ్గరగా ఉందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై రమణయ్యపేటలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రూ.2.94 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆదాయార్జన మార్గాలు చూపి సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వ కేటాయింపులు ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రిగా విశేష అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే రీతిలో బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నికలలో హామీ నిచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాలకు నిధుల కేటాయింపు జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడానికి కూడా బడ్జెట్లో నిధులు కేటాయింపు జరిగిందన్నారు. సామాజిక పింఛన్లు, దీపం పథకం, అన్న క్యాంటీన్ వంటి పథకాల నిర్వహణకు భారీగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు 16 వేల 739 కోట్లు కేటాయించడం మంచి పరిణామం అని అన్నారు. గ్రామాలలో రోడ్ల అభివృద్ధి చెందుతాయని అడబాల తెలిపారు.

# అక్నూ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 11 :**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ లో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. జోసెఫ్ స్టీఫెన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే కష్టించి చదువుకోవాలని తల్లిదండ్రుల ఆశలకు విలువనిచ్చి, ప్రతి ఒక్కరు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ భారతాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెలళుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సభలో ముఖ్యవక్త పాల్గొన్న సత్యాస్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ విద్యా దినోత్సవం లో రోజు మన లక్ష్యాలు, ఆశయాలు గుర్తు చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రిగా చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ యం.నానిబాబు, డాక్టర్ కే. హరిబాబు, డాక్టర్ ఎం. గోపి చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎం. పోచయ్య ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లలితానగర్‌లో ఉచిత బిఎండి పరీక్షలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11 :** స్థానిక లలితానగర్ రోహిణి క్లినిక్ వద్ద డాక్టర్ అద్దంకి సూర్య ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు ఉచితంగా బిఎండి పరీక్షలు నిర్వహించారు. ప్రతీ నెలా నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు డాక్టర్ సూర్య తెలిపారు. 2 వేల 500 విలువైన ఈ పరీక్షను స్థానికులకు ఉచితంగా చేస్తున్నట్టు వివరించారు. ఆస్టియో పోరాసిస్, ఆర్థరైటిస్, ఇతర కీళ్ల నొప్పుల బారిన పడకుండా ఉండాలంటే ఈ బిఎండి పరీక్ష చేయించుకుని మందులు వాడటం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. వయసు పైబడిన వారితో పాటు చాలా మందికి మోకాళ్ళు, కీళ్ల నొప్పులు అధికమవుతున్నాయని అందువల్ల పరీక్షలు నిర్వహించి బలవర్ధకమైన ఆహారం, క్రమం తప్పకుండా మందులు వేసుకోవడంపై అవగాహన కల్పించడానికి ఈ శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. టోరెంట్ ఫార్మా కంపెనీకి చెందిన మెడికల్ రిప్రజంటేటివ్ సయ్యద్ జావేద్ పర్యవేక్షణలో రోగులకు బిఎండి పరీక్షలు నిర్వహించారు. స్థానికులు సుమారు 200 మంది ఈ శిబిరంలో బిఎండి పరీక్షలు చేయించుకున్నారు. లలితా నగర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఇసుకపల్లి శ్రీనివాస్, నామన వాసు, జి.బాలాజీరెడ్డి, అప్పన బాబూరావు, కాళింగి సత్యనారాయణ, తాతాజీ, రామకృష్ణ, బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వై.ఎస్.ఎన్ మూర్తి, హరి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 13న కస్తూరిబా నాన్ టీచింగ్ స్టాఫ్ ఇంటర్వ్యూలు

ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 11:** రంపచోడవరం డివిజన్ లోనిలో గల కస్తూరిబా బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి ఈ నెల 13న రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆఫీసులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు తెలిపారు. రంపచోడవరం డివిజన్లోని గంగవరం, రంపచోడవరం, వై రామవరం, మారేడుమిల్లి మండలాల్లోని కస్తూరిబా పాఠశాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి 895 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారులు ఈ నెల 13 ఉదయం 10 గంటలకు రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆఫీసులో జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు .

## రమణ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆనందరావు, ఎంపీ హరీష్ మధూర్



**అమలాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 11 :**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జన్మదిన వేడుకలు వారి స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి
పుట్టినరోజు వేడుకకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ బాలయోగి విచ్చేసి మెట్ల రమణబాబుకు పుష్పగుచ్ఛం అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అలాగే అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు, వాణిజ్య వర్గాల కార్యవర్గ సభ్యులు, జిల్లా నలుమూల, ఎన్డీఏ కూటమి,నాయకులు, కార్యకర్తలు, మెట్ల అభిమానులు వందల సంఖ్యలో తరలివచ్చి దుస్సాలువాలతో, సత్కరించిపుష్పగుచ్ఛాలు అందించి, భారీ బాణాసంచ కాల్చి మెట్ల రమణబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు
సుదూరాల నుంచి వచ్చిన నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు రమణబాబు అల్పాహార విందు ఏర్పాటు చేశారు

## 50 లీటర్లు సారా, 8 లిక్కర్ బాటిల్స్ పట్టివేత..



**దేవీపట్నం,పెన్ పవర్,నవంబర్11:** దేవీపట్నం మండలంలో నాటు సారా, లిక్కర్ బాటిల్స్ పోలీసు అధికారులు పట్టుకున్నారు. ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. అంగుళూరు గ్రామ సమీపంలో పోలవరం ప్రాజెక్టు పనుల వద్ద నాటు సారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి 20 లీటర్ల సారాను స్వాధీన పరచుకున్నట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు. చినబీంపల్లి గ్రామంలో అక్రమంగా సారా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని 30 లీటర్ల నాటుసారా పట్టుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా నాగళ్లపల్లి గ్రామంలో అక్రమంగా లిక్కర్ ని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 8 విస్కీ క్వార్టర్ బాటిల్స్ స్వాధీనపరుచుకున్నామని ఎస్సై తెలిపారు. నాటుసారా, బెల్ట్ షాపుల పై ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొన్ని గ్రామాలలో వీటికి సంబంధించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమాలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇటువంటి అక్రమ వ్యాపారాలు సాగిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో సారా బట్టీల పై దాడులు నిర్వహించి, బట్టీలను ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# ప్రతి విద్యార్థి అపార్ ఐడి, వివరాలను నిక్షిప్తం చేయాలి

- కలెక్టర్ షన్మోహన్ ఆదేశం

**కాకినాడ. పెన్ పవర్ నవంబర్ 11 :**యూడైస్ ప్లస్ లో ప్రతి విద్యార్థి అపార్ ఐడి, వివరాలను నిక్షిప్తం చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆదేశించారు.
'ఒక విద్యార్థి–ఒక దేశం' అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యూడైస్ ప్లస్ విధానంలోకి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని, విద్యార్థుల సర్వే అపార్ ఐడి నమోదు ప్రక్రియపై అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సోమవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ ఐడి ఉండాలన్నారు.విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు.ఈ క్రమంలోనే విద్యార్థుల విద్యార్హత, విద్యపై సమగ్ర వివరాలను సేకరిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం సూచించిన వెబ్సైట్లోనే వివరాలు నిక్షిప్తం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థుల అపార్ ఐడి ని నమోదు చేయడం లో జాప్యం జరుగుచున్న విషయం గుర్తించడమైనదని తెలియజేశారు. అన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఈ శనివారం అనగా 16 నవంబర్ లోగా అందరు విద్యార్థుల యొక్క అపార్ ఐడి 100% నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. లేనియెడల ఆ పాఠశాల, కళాశాలల యొక్క గుర్తింపు రద్దు చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.కాకినాడ జిల్లాలో మొత్తం 3,42,298 మంది విద్యార్థులకు గాను 2,17, 535 మందికి విద్యార్థులకు మాత్రమే అపార్ (ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీలు తయారుచేయడం జరిగిందని తెలియజేశారు . విద్యార్థుల



సమగ్ర వివరాల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ అన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నేత నరసింహామూర్తి మృతి - కళ్లు దానం



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘ సీనియర్ నాయకులు, సంఘ సంస్కర్త వెత్సా నరసింహామూర్తి (80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. నరసింహామూర్తికి ఇద్దరు చొప్పున కుమారులు, కుమార్తెలు ఉన్నారు. ఆర్యవైశ్య సంఘ నాయకులుగాను, రైస్ మిల్లర్ గాను నరసింహామూర్తికి మంచి గుర్తింపు ఉంది. నరసింహామూర్తి మృతి పట్ల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులతోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

**కళ్లు దానం చేసిన నరసింహామూర్తి**

మరణానంతరం తన కళ్ళు మరొకరికి చూపును ప్రసాదించాలనే లక్ష్యంతో భావించిన వెత్సా నరసింహామూర్తి తన కళ్ళను దానం చేసేందుకు ముందుగానే ఒప్పుకున్నారు. ఈ మేరకు నరసింహామూర్తి మృతితో ఆయన కుటుంబ సభ్యులు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ సిబ్బందికి తెలిపారు. దీంతో సోమవారం ఐ బ్యాంకు సిబ్బంది ఆలమూరుకు చేరుకుని నరసింహామూర్తి కళ్ళను సేకరించి ఆయన లక్ష్యాన్ని ఐ బ్యాంకు సిబ్బంది అభినందించారు.

## ఇంజనీరింగ్ పనులు వేగవంతం చేయాలి





**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ నవంబర్ 11 :** ఏజెన్సీలో వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో గిరిజన సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఏపీ ఈపీడీసీఎల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, స్పెషల్ మైనర్ ఇరిగేషన్ శాఖ తదితర ఇంజనీర్ విభాగాల ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఎపీఈపీడీసీఎల్ ద్వారా పింజరకొండ, పాతకోట, గుర్తేడు, చింతలపూడి తదితర మారుమూల ప్రాంతాలలో కొత్త కరెంటు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు నివేదికలు తయారు చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ మైనర్ ఇరిగేషన్ ద్వారా ప్రారంభించిన చెక్ డాం పనులు పూర్తిచేయాలని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా ప్రారంభించిన రోడ్డు పనులు పూర్తి చేయాలనే ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్ విభాగం ద్వారా చేపట్టిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో నిరుపేద గిరిజనులకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఒక్కొక్క ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఎన్ని పనులు మంజూరు అయినవి ఎన్ని పనులు ప్రారంభించినది, ఎన్ని పనులు పూర్తి చేసినది అదేవిధంగా ఇంకా ఎన్ని పనులకు టెండర్లు పిలవలసి ఉన్నది ఒక్కొక్క ఇంజనీర్ విభాగాల ఇంజనీర్లను ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, ఈఈ రవికుమార్, డిఇలు సాయి సతీష్,చైతన్య రామచంద్రమూర్తి, మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, నాగరాజు, ఏఈలు సత్యనారాయణ, పి వెంకటరమణ, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా సేవలు మరువలేనివి- నాగవేణి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 11:**భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవల మరువలేని తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకురాలు పి నాగవేణి అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక స్థానిక కళాశాల ఆవరణలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు పివి నాగార్జున అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. యువత మౌలానావంటి నాయకుల్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరం అన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మౌలానా విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. స్వాతంత్ర అనంతరం 11 సంవత్సరాలు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నాగార్జున మాట్లాడుతూ స్వాతంత్ర్య సమపాద్యంలో మౌలానా సేవలు అమోఘం అన్నారు. గాంధీ నెహ్రూలకు ఈయన అత్యంత సన్నిహితుడని విద్యాపరంగా మేధావుని గ్రహించి ఆయనకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు నాగ భవాని, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డి స్రవంతి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు నాగమణి, జంతు శాస్త్ర అధ్యాపకురాలు శిరీష, లెక్కలు అధ్యాపకురాలు సీతామహాలక్ష్మి, ఆంగ్ల అధ్యాపకురాలు నిర్మల, తెలుగు అధ్యాపకులు పాముల తిరుపతయ్య, వృత్తి విద్య కోర్స్ అధ్యాపకుడు శ్రీనివాస్, హిందీ అధ్యాపకుడు జె వెంకటేశ్వరరావు, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు బైక్ నడిపితే చర్యలు తప్పవు



- జగ్గంపేట సీఐ వై.ఆర్.కె

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 11 :** మైనర్లు బైక్ నడిపితే చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జగ్గంపేట హైస్కూల్ లో హెచ్ఎం టీవీఎస్ రంగారావు అధ్యక్షతన జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జగ్గంపేట సిఐ శ్రీనివాస్, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళా భద్రత చట్టాలు రక్షణ పై క్షుణ్ణంగా వివరించారు. పాఠశాలలో ఇవిటిజింగ్ కు పాల్పడరాదన్నారు. ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిలో అపరిచితుల నుంచి వచ్చే లింకులు ఓపెన్ చేయరాదన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ లో ఆన్లైన్ గేమ్ లు, బెట్టింగ్ లు జోలికి వెళ్ళరాదన్నారు. మైనర్ బాలబాలికలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఇంటికి చేరే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఉస్మారా బేగం, సీనియర్ ఉపాధ్యాయులు ఎన్.కృష్ణమోహన్, వి ఎస్ మూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

# కనిపించడం లేదు నవ్యశ్రీ



**చింతూరు, పెన్ పవర్, నవంబర్ 11:**బీసీ కాలనీ గ్రామానికి చెందిన చే[్]బ్రోలు వెంకటేశ్వరరావు కుమార్తె నవ్య శ్రీ , వయస్సు 18 సంవత్సరాలు, టెన్త్ క్లాస్ పూర్తి చేసి, ఇంట్లో ఉంటూది. రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రానందున, ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసిదర్యాప్తు చ పై ఫోటోలోని మహిళ యొక్ ఆచూకీ తెలిసినవారు చింతూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని కోరుచున్నాము .

# జగ్గంపేట అన్నా క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 11:** జగ్గంపేట–కాకినాడ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ సోమవారం జగ్గంపేట గ్రామానికి చెందిన కెంగం రమణ, కెంగం రామకృష్ణ సోదరులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, కేంగం రామకృష్ణ, వేములకొండ జోగారావు, మారిశెట్టి గంగ, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు బద్ది సురేష్, కోడూరి రమేష్, ప్రేమ స్వరూప్ బుజ్జి, పంపనబోయిన అప్పాజీ, దార్ల నానాజీ, పుర్రె వీరబాబు, గొర్రెల వీరబాబు, వానశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# హర హర నామస్మరణతో మార్మోగాయి శివాలయాలు.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్11:**కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా మండలంలో గల అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.కె గంగవరం మండలం కోటిపల్లి లో తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో గౌతమి గోదావరిలో పుణ్యస్నానమాచరించి శివునికి ప్రీతి కరమైన రోజు సోమవారం సందర్భంగా శ్రీ ఛాయా సోమేశ్వరస్వామినీ అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారిని అమ్మవార్లను పువ్వులతో ప్రత్యేక అలంకరించారు ఆలయ ఈవో స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఏ అసౌకర్యం కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసారు అదేవిధంగా కె గంగవరం మండలం అన్ని గ్రామాల్లో శివాలయంలో హరిహర నామాలతో శివాలయాలు మార్మోగాయి. కె గంగవరం మండలం పాతకోట గ్రామంలో శ్రీ లోపాముద్రంబ అగస్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. యండగండి గ్రామంలో సోమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# స్పందన అర్జీ ఫిర్యాదుల పరిష్కార వేదికకి 198 అర్జీలు





**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11:** ప్రతి సమస్యపై స్పష్టతతో పరిష్కార మార్గాలు నాణ్యతతో చూపాలని జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి నిషా%శీ%తి అధికారులను ఆదేశిం చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు నిర్వహిం చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, జిల్లా రెవెన్యూ అధికారి వి మదనమోహ న్రావు, డిఆర్డిఏ పిడి డాక్టర్ వి శివ శంకర్ ప్రసాద్ అర్జీదారుల సమస్యలను సావధానం గా విని అందుబాటులో ఉన్న అధికారుల ద్వారా తగు పరిష్కార మార్గాలు చూపారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీ దారుల నుండి సుమారుగా 198 అర్జీలను వారు స్వీకరిం చారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో పారదర్శకత, నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై పూర్తి స్పష్టతతో పరిష్కరించిన ప్పుడే ఆర్జీదారులు సంతృప్తి చెందడంతో పాటు పదే పదే అర్జీలు ఒకే అంశంపై పునరా వృతం అయ్యే అవకాశం ఉండదని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) ద్వారా, ప్రజల నుంచి స్వీక రించిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్య పై స్పష్టత కలిగినప్పుడే ఆర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరిం చగలుగుతారన్నారు.ఆర్జీ లను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశిం చారు. పారదర్శకతతో నిబంధనలను పాటిస్తూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్పష్టతతో కూడిన పరిష్కార మార్గాలు చూపా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరి ష్కరించే విధంగా చర్యలు తీసుకుం టుందన్నారు. ఆర్జీదారులు సంతృప్తి చెందేలా పారదర్శ కంగా పరిష్కారం ఉండాలని, గడువుతీరిన అర్జీలు ఏ స్థా యిలోను పెండి%శీ%గ్ ఉండరా దన్నారు. సంతృప్తికరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఉద్దేశం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తమ సమ స్యలు పరిష్కారం అవుతాయ నే నమ్మకంతో ఆర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా ఆర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో డిఇఓ శాంత లక్ష్మి, ఆర్డబ్ల్యుఎఫ్ ఎస్ ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, డీఎస్ఓ ఉదయ భాస్కర్, సిపిఓ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసా య అధికారి వి. బోసు బాబు, జిల్లా మేనేజర్ డిఐసి బీకేపీ ప్రసాద్, జిల్లా నీటి యాజ మాన్య పిడి ఎస్ మధుసూద న్, జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ, జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకట రావు డిఐపిఆర్ఓ కె లక్ష్మీనా రాయణ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల మోసపూరిత విధానాలను వ్యతిరేకించండి.



**టీ. నర్సాపురం, పెన్ పవర్,నవంబర్ 11:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే విధానాలు అవలంబిస్తున్నారని అన్నారు. దేశంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే నాయకుడు ఉండాలని ఉద్దేశంతో జమిలి ఎన్నికలు తెచ్చారని అన్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడమేనని విమర్శించారు. వక్ఫ్ బోర్డ్ భూముల సమస్యపై వివాదం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఆ భూములు అప్పచెప్పాలనే విధానం అవలంబిస్తున్నారని అన్నారు. మత రాజకీయాలు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారని, రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. సర్దుబాటు పేరుతో ప్రజలపై కరెంటు చార్జీలు వేస్తున్నారని నిత్యవసర వస్తువులు,వంట నూనె, బియ్యం కందిపప్పు ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానంలో ఒకటి మాత్రమే అమలు చేసి మిగతా వాటి గురించి మాట్లాడడం లేదని అన్నారు. వ్యవసాయ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలనీ, అసైన్డ్ సీలింగ్ భూములు పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సమస్యలు తిష్ట వేసి ఉంటే ఆ శాఖను వదిలేసి హోం శాఖ నాకు ఇస్తే ఇంకోలా ఉంటుంది అని పవన్ కళ్యాణ్ వాక్యాలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇస్తామన్నా 20వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 రూపాయలు ఇస్తామన్న హామీ,డీఎస్సీ విడుదల,తల్లికి వందనం పేరుతో ఇస్తామన్న 15000 రూపాయలు, నిరుద్యోగ భృతి,ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈ నెల 14వ తేదీ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ అనుమోలు మురళి , మండల నాయకులు మడకం కుమారి, భారగడ కుమారి, పి. మంగ, ముత్తమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద ఎస్ యానం గ్రామస్తుల నిరసన





**వేదాంత కార్యకలాపాలు స్తంభింప చేస్తాం.**

**అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11**

గత 30 సంవత్సరాలుగా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా ఉపాధి కొల్లగొట్టిన వేదాంత ఆయిల్ కంపెనీ నిర్లక్ష్యం చేస్తుందని స్థానిక నిరుద్యోగులకు ఉపాధి చూపకుండా అన్యాయం చేస్తుందని అనేక దపాలుగా ఆందోళన చేసిన గాని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వేల కోట్ల రూపాయల చమురు నిక్షేపాలు తరలించకపోతుందని ఆరోపిస్తూ ఇప్పటికైనా వేదాంత ఆయిల కంపెనీ ఎస్ యానం గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలు నిరసన తెలిపారు గ్రామ ప్రజలకు వేదాంతయలు కంపెనీ ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు 30 సంవత్సరాలుగా గ్రామాన్ని స్మశానంగా మార్చారని కనీసం త్రాగునీరు కూడా పూర్తిస్థాయిలో అందించకుండా స్థానికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యం వలన వ్యవసాయం మత్స్య సంపద కనుమరుగైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు దీనివలన గ్రామంలో ఉన్న యువతకు ఉపాధి లేక వలస వెళ్లిపోతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు గ్రామం మొత్తం కాలుష్య భరితం అవడం వలన ప్రజలందరూ తీవ్రమైన రోగాలకు గురవుతున్నారని అయినా కానీ వేదాంత కంపెనీ గ్రామస్తులను విస్మరించి ఇతర రాష్ట్రాలకు చెందిన వేదాంత అధికారులు స్థానికుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పది రోజుల్లో తాము పెట్టిన డిమాండ్స్ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వేదాంత ఆయిల్ కంపెనీ కార్యకలాపాలు స్తంభింప చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు అనంతరం గ్రీవెన్స్ సెల్ లో డిఆర్ఓ మరియు ఎస్పీ ఆర్డీవో డీఎస్పీలను కలసి వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగి రాజా రాజేశ్వరి ఎంపిటిసి సభ్యులు పెట్ట అప్పారావు మాజీ సర్పంచ్ లంకె భీమరాజు పులిశెట్టి దొరబాబు రేవు తిరుపతిరావు అయితాబత్తుల రాజశేఖర్ పలచోల్ల బుజ్జి మన్నే వెంకటేశ్వరరావు కాండ్రేగుల వెంకటేశ్వరరావు మేకల నానాజీ కోటిపల్లి రాజు పలచోళ్ళ గోపి ముత్తబత్తుల శ్రీనివాసరావు లంకె వెంకటరావు ఉండ్రు సామ్యూల్ ఐతాబత్తుల మీరా కుమార్ మరియు గ్రామ నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు



